W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

30-8-2025







## పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

భారీ వర్షాల వల్ల రైతుల పంటలు దెబ్బతిన్నందున పంటకు నష్టపరిహారం కల్పించాలని, వాగుల చెప్ట లపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కి మాస్ లైన్ ప్రజాపంద ఉమ్మడి జిల్లా నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

04

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.

కూసుమంచి
మహా



05

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.

04





## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచా యతీ, మండల పరిషత్ కార్యాల యాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు.


03

# ప్రమాదకర ప్రయాణం

## రోడ్డును కమ్మేస్తున్న చెట్లు..!

ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిందే. అసలే సింగిల్ రోడ్డు దానికి తోడు ఇరువైపులా దట్టమైన చెట్ల పొదలు పెరిగి రోడ్డున కమ్మేసాయి. అందులో ఘాటీ రోడ్డును తలపించే విధంగా మలుపులతో ఎదురుగ ఏమొస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రయాణం సాగాలి. ఇది మండల పరిధి అనంతారం నుండి కాకర్ల వరకు బీటీ రోడ్డు ప్రయాణ ప్రస్తుత పరిస్థితి. ఆ రోడ్డు గుండా నడిచే వాహనదారులు చెట్ల కొమ్మలను తప్పించుకొనుటకు పడరాని పాట్లు పడుతున్నారు. దీంతో రోడ్డు దెబ్బతినడమే కాకుండా పరిసర ప్రాంతమంతా అస్తవ్యస్తంగా తయారయింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు కోరుతున్నారు.

జూలూరుపాడు, మహా









# ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీఓ

**జూలూరుపాడు, ఆగస్టు 29, (మహా):** భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 11 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను స్థానిక ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంఈఓ జుంకీలాల్ తో కలసి శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుత పరిస్థితి, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్, పాఠశాలల విద్యుదీకరణ తదితర అంశాలపై పరిశీలించడం జరిగింది. సందర్శించిన పాఠశాలల మౌలిక వసతులపై నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ తులసిరాం, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నివాళులర్పించిన మున్నూరు కాపులు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మున్నూరు కాపు సంఘం మండల నాయకుడు వాకాటి సురేష్ మాతృమూర్తి వాకాటి సుజాత సంస్మరణ సభ శుక్రవారం కారేపల్లిలోని వైఎస్ ఎన్ గార్డెన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మున్నూరుకాపు సంఘం మహిళ అధ్యక్షురాలు పగడాల మంజుల.నాయకులు అడపా పుల్లారావు.ఏనుగుల ప్రకాష్,తేళ్ల శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరరావుతో పాటు సింగరేణి మండల మున్నూరుకాపు సంఘం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు,ముత్యాలసురేష్, పలువురు మున్నూరు కాపు కులస్తులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరై వాకాటి సుజాత చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు



**కూసుమంచి, మహా :** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సొసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మిరాకిల్ మైండ్స్ పాఠశాలలో క్రీడ,తెలుగు భాష దినోత్సవం

**సత్తుపల్లి, ఆగస్టు 29: మహా:** పట్టణ పరిధిలోని మిరాకిల్ మైండ్స్ స్కూల్ ఆధ్వర్యంలో తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి, జాతీయ క్రీడాకారుడు మేజర్ జాన్ చంద్ జన్మదినం సందర్భంగా తెలుగు భాష,క్రీడ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ యం.రత్నాకర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం ఉండాలని సూచించారు.ఈ వేడుకలకు కారణమైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు సాహిత్యానికి పితామహులని తెలుగు భాష అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలు కొనియాడారు, క్రీడారంగంలో హాకీ క్రీడతో ఒలంపిక్ లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించి క్రీడలతో కూడా పుట్టిన దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవచ్చునని మేజర్ జాన్ చంద్ నిరూపించారని అన్నారు.ఇరువురి జన్మదిన వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ మొంద్రు రత్నాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు పద్మ, మౌనిక, మహేష్, కాతుల్ వ్యాయామ ఉపాధ్యాయులు మురళి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఆగస్టు -29, మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు. ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ(ఎం) నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు, బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి, సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు, ఎస్. నరసింహా రావు, సిపిఐ(ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి





**ఖమ్మం, ఆగస్టు-29, మహా:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్ధార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్ధార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభా వంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు.



# ఘనంగా మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

**జూలూరుపాడు, ఆగస్టు 29, (మహా):** జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, బహుమతి బహుకరణ దాత, మంగముడి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం జూలూరుపాడు జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, సెంట్ ఆంటోనీ, జడ్పిహెచ్ఎస్ కాకర్ల, జడ్పిహెచ్ఎస్ పాపకొల్లు, ఏజిహెచ్ఎస్ నర్సాపురం పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఉద్దేశించి మంగముడి మాట్లాడుతూ హాకీ క్రీడలో అత్యంత ప్రతిభ పాఠవాలు కనబరిచి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావడానికి ధ్యాన్ చంద్ విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆనాడే ఒలంపిక్ క్రీడలు 1928 అమిస్టర్ డాం, 1932 అమెరికా, 1936 జర్మనీలో జరిగినటువంటి ఒలంపిక్ క్రీడల్లో హాకీ క్రీడలో భారతదేశానికి బంగారు పతకాలు సాధించారని, ధ్యాన్ చంద్ ని హాకీ మాంత్రికుడిగా మంగముడి కొనియాడారు. అదే విధంగా విద్యార్థులంతా చదువుతోపాటు, క్రీడలలో కూడా రాణించాలని, అదే విధంగా రాబోయే జోనల్ క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి లక్ష్మీనరసయ్య, పాపకొల్లు హెచ్ఎం ఎస్ కే మీరా సాహెబ్, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా, సూరపనేని శాంత కుమారి, నంద్రు గురుమూర్తి, పి రామనాథన్, జి వెంకటేశ్వర్లు, జివిఆర్ ప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, పి ఉమా మహేశ్వరి, బానోత్ సునీత, వి శకుంతల, జి నాగ రమేష్, పి ఉదయ సేతు, జి ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




మహా పత్రిక



## పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**జూలూరుపాడు, ఆగస్టు 29, (మహా):** మండల వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాల వల్ల రైతుల పంటలు దెబ్బతిన్నందున పంటకు నష్టపరిహారం కల్పించాలని, వాగుల చెప్ట లపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కి మాస్ లైన్ ప్రజాపంద ఉమ్మడి జిల్లా నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జూలూరుపాడు మండలంలో జడలచింత తుమ్మల వాగు వద్ద, అన్నారుపాడు అలుగు వాగు వద్ద, నర్సాపురం, బేతాలుపాడు మధ్య తుమ్మల వాగు పై ఉన్న చెప్టల కారణంగా భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వాగులు పొంగి సుమారు 12 గ్రామాల ప్రజలు రాకపోకలు బంద్ అయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ఆ స్థానాలలో హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జాటోతు కృష్ణ, బానోతు ధర్మ, ఖమ్మం జిల్లా నాయకులు పుల్లయ్య, కంకణాల అర్జునరావు, మండల నాయకులు లక్ష్మణరావు, బాబు, వీరభద్రం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ మంజూరు



**నేలకొండపల్లి, ఆగస్టు 29 మహా:** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 50 ఆటో మేటిక్ క్లీనర్స్ ను మంజూరు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ. ఆలీం తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. శనివారం నిర్వహించనున్న ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ అవగాహన కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలో తొలిసారిగా ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ వినియోగం పై నేలకొండపల్లి లో డేమో –కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా లోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శులు, సిబ్బంది కి అవగాహన కల్పించున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న 256 ప్యాడీ క్లీనర్స్ కు కొత్తగా వచ్చిన క్లీనర్స్ కు అనుసంధానం చేసి వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు



**నేలకొండపల్లి, ఆగస్టు 29 మహా:** ముసాయిదా ఓటర్ల జాబితా పై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యం. యర్రయ్య ను నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొందయ్య లు శుక్రవారం కలిశారు. ఓటర్ల జాబితా పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒకే కుటంబం కు చెందిన ఓటర్ల కుటుంబ సభ్యులు ఒక వార్డులో...మరి కొంత మంది ఒక వార్డులో ఉన్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓటర్ల లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే మారుస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఒక వార్డు కు చెందిన ఓటర్ల ఒకే చోట లేకుండా వీధులు చాలా దూరంలో ఉన్నాయని... ముఖ్యంగా 9 వార్డు నుంచి 13 వార్డు వరకు ఓట్లు ను ఒకే వార్డు ఒకే ప్రదేశం లో ఉండేలా చూడాలని కోరారు. అదే –విధంగా పోలింగ్ కేంద్రాలకు కూడ అందుబాటులో ఉంచాలని కోరారు: వీటిని జిల్లా అధికారులతో చర్చించి నిర్ణయం తీసకుంటామని ఎంపీడీఓ తెలిపారు. అదే విధంగా శనివారం జరిగే రాజకీయ నాయకుల సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

### కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఆగస్టు 29, మహా :** ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్ పాల్గొన్నారు.





# గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**జూలూరుపాడు, ఆగస్టు 29, (మహా):** మండల పరిధి కొమ్ముగూడెం గ్రామంలో డ్రైనేజ్ క్లీనింగ్, పారిశు ద్ధ్యం పనులు చేపట్టక సమస్యల వలయంగా మారిందని, వెంటనే గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా ఏడు నెలల నుండి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, మంచినీటి సమస్య ఉందని, గ్రామంలో వర్షాలు కురిస్తే కరెంటు సమస్య తీవ్రంగా ఉందని, అలాగే గ్రామంలో రెండు ప్రాంతాల్లో 11 కేవీ వైర్లకు ప్రమాదకరంగా చెట్లు తగులుతూ విద్యుత్ ప్రమాదాలకు నిలయంగా ఉందని అన్నారు. పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామంలో పలు సమస్యలపై ధర్నా నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని, అప్పటికప్పుడే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ సమస్యలకు పరిష్కారం చూపకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూక్య బిచ్చు, బానోత్ శంకర్, బుక్య రవి, బానోత్ చిన్నమయ్య, మోతిలాల్, హర్ల, అభిమిత్ర, పేరుమాళ్ళ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కూసుమంచి, మహా:** పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో రూ. 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లింగారంతండాలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. జీళ్ల చెరువు గ్రామంలో రూ. 2 కోట్ల 25 లక్షలతో



నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# సీతారామ ప్రాజెక్ట్ కాలువ భూమి కోసం పేసా గ్రామసభ

**కామేపల్లి, ఆగస్టు 29( మహా ):** ఖమ్మం జిల్లాలో భూములను సస్య శ్యామలం చేసేందుకు తలపెట్టిన సీతారామ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువకు భూసేకరణ నోటిఫికేషన్ ప్రకటన కొరకు శుక్రవారం కామేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పేసా గ్రామ సభ లో భూసేకరణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ కామేపల్లి రెవిన్యూ పరిధిలో 20. 01 ఎకరాలకు గతంలో భూసేకరణ జరగలేదని ప్రస్తుతం భూసేకరణ జరిపి వారికి మార్కెట్ విలువ ద్వారా నష్టపరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు, పేసా గ్రామసభ అనుగుణంగా రైతులకు సమాచారం అందించి నిర్వహణ జరిగిందని తెలిపారు, ఈ భూసేకరణ విధానానికి రైతులందరూ సహకరించాలని సూచించారు, పెండింగ్లో ఉన్న భూసేకరణ పూర్తి అయితే త్వరగా రైతులకు ఖాతాలో డబ్బులు జమ పరిచేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు, రైతులు సహకరించాలని కోరారు,అనంతరం కాలువ నిర్మాణంలో నిర్వాసితుల భూములను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రత్యేక అధికారి తారా దేవి,తఃహశీల్దార్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నరసింహ, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా

# కలిసిన న్యాయధికారి వినయ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మహా):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన వనం వినయ్‌కుమార్ కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. ఈ క్రమంలో ఆయన రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం వినయ్‌కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. న్యాయశాఖ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో న్యాయాధికారికి ఘన సన్మానం కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వనం వినయ్‌కుమార్‌ను జిల్లా న్యాయశాఖ ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ న్యాయాధికారి వినయ్‌కుమార్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ దీకొండ రవికుమార్, ట్రెజరర్ లగడపాటి సురేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు ఈ. మీనాకుమారి, జి. ప్రమీల, జాయింట్ సెక్రటరీ హెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు వాకాటి సురేష్ మాతృమూర్తి సుజాత సంస్మరణ కార్యక్రమంలో శుక్రవారం జరిగింది. వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు హాజరై సుజాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వాకాటి సురేష్‌ను కలిసి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, నాయకులు అడపా పుల్లారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, కరకపల్లి రాయమల్లు, ముండ్ల ఏకాంబరం, సీపీఐ(ఎంఎల్) నాయకులు వై.ప్రకాష్, జానకీ, సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాలసురేష్, నాయకులు తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కేతిమళ్ల శ్రీను, పోట్లకాయల రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన,ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటాలు

**కారేపల్లి, మహా:** యువజన, ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ నిరం తరం సమరశీల పోరా టాలు నిర్వహిస్తుందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల మహాసభ భాగం రామనర్సయ్య భవన్‌లో దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో చింతల రమేష్ మాట్లాడుతూదేశంలో మోడీ డ్వెవర్షన్ రాజకీయాలు నడిపిస్తున్నారని, మతం, యుద్ధం వైపు దృష్టి మరలుస్తూ తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడని విమర్శించారు. యువతకు బీజేపీ మోడీ ప్రభుత్వం ఏడాది రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చారని,నేడు ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తూ నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలను తమగుప్పెట్లో పెట్టుకోని అధికారం కోసం బరితెగిస్తున్నారన్నారు. ప్రత్యేక ఓటర్ సవరణ (సర్)పేరుతో ప్రతిపక్షాల అనుకూల ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ అమలు చేయకుండా కల్లబల్లి కబుర్లు చెప్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాల రూపకల్పనకు ఆగస్టు 31న ఖమ్మం మంచికంటి భవన్ లో డీవైయఫ్ఐ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. నూతన కమిటీ ఎన్నిక డీవైఎఫ్ఐ కారేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా ధారావత్.వినోద్, ఆదెర్ల వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా చినుముల భరత్,నరేష్, కిన్నెర కిరణ్, గడ్డం.దీలిఫ్, సహాయ కార్యదర్శులుగా నవీన్, నరేందర్, సంపత్, సాంబ కమిటీ సభ్యులుగా వెంకటేష్, శ్రీధర్, అనిల్, రణధీర్, సలీమ్, రఘు, నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.





# తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మహా):** తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు.

ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులు కుక్కల బెడదను నివారించాలని వినతి

**ముదిగొండ ఆగస్టు 29 మహా:** ముదిగొండ గ్రామంలో ఉన్న వీధి కుక్కలు,కోతుల బెడదను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారి నుండి ఎర్రజెండాలతో నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించి,పంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ వీధి కుక్కలు, కోతులు తీవ్రమై గ్రామ ప్రజలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. కుక్కలు,కోతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.గ్రామంలో పారిశుద్ధ్యంతోపాటు, ఫాగింగ్ చేయాలని,సైడ్ డ్రైనేజీల్లో పూడికతీత తీసి,వీధిలైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ రామకృష్ణకు అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు దామోదర్,ఇరుకు నాగేశ్వరరావు, మందరపు పద్మ,బట్టు రాజు, వెంకన్న,గ్రామ నాయకులు బుర్ర ధర్మయ్య, బలంతు వెంకటనారాయణ,కట్టకూరి ఉపేందర్, వెంకటేశ్వర్లు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

